
సుందరం మూవీస్ సమర్పించు పద్మిని పిక్చర్స్ వారి
శ్రీకృష్ణదేవరాయలు
ఈస్ట్‌మన్ కలర్
విజయ
రిలీజ్
నిర్మాత-దర్శకుడు:
బి.ఆర్.పంతులు

ముందు మాట!

అది పవిత్ర తుంగభద్రా నదీతీరం....

ఆ తీర సమీపంలోనే ఉంది శిథిల హంపీ నగరం....

అదే....అలనాటి విజయనగర సామ్రాజ్య వైభవానికి మూలస్థానం.

అక్కడే....ఒకప్పుడు....

రత్నాలు రాసులుగాపోసి కొలిచారు మన వర్తకులు.
ఆచంద్రతారార్కమై నిలిచే అపురూప కావ్యాలను సృష్టించారు మనకవులు.
శిలాఖండాలను కళాఖండాలుగా తీర్చిదిద్దారు మన శిల్పులు.
సప్తస్వరాలలో సర్వప్రపంచాన్నీ ఓలలాడించారు మన గాయకులు.
ఆంధ్రజాతి పౌరుషం అనన్యసామాన్యమని దశదిశలా చాటిచెప్పారు
మన వీరులు.

అందుకు నిదర్శనంగా ఈ నాడు మనకు మిగిలినవి....

ఆ వైభవ స్మృతి చిహ్నాలు మాత్రమే....

అచ్చట.... ఏ ఒరిగిన సౌధాన్ని ప్రశ్నించినా
ఏ విరిగిన శిల్పాన్ని పలకరించినా
ఒకటే నాదం....ఒకటే సమాధానం

అదే... ఆంధ్రభోజుడైన శ్రీకృష్ణ దేవరాయలు చరిత్ర

ఆ చరిత్రకు మనోహర రూపకల్పనమే ....

సుందరం మూవీస్ సమర్పించు

పద్మిని పిక్చర్స్ వారి

శ్రీ కృ ష్ణ దే వ రా య లు

[రంగుల చిత్రం]

పాటలు

పాట నెం. 1 పాడినవారు : పిఠాపురం & పార్టీ

జోహారు కృష్ణరాయా !
జోహారు ఆంధ్ర భోజా !
ధీరకులశేఖరా.... వీరాధివీరా !
సాహిత్యరసఖనీ... బహుకళోద్ధారా !

జోహారులందుకో కృష్ణదేవరాయా !
విజయనగర సామ్రాజ్య వైభవ సంకేతా !
కర్మవీర.... ధర్మతేజ.... కవికుల సంపోషకా !
సర్వమత సమన్వితా సంస్కృతీ ప్రకాశకా !

నీ మహా పరాక్రమం వీరులకాదర్శం
నీ కళాభిమానమే లోకసన్మానితం
నీదు రాజ్యపాలనయే సర్వదా మహోన్నతం
దేశపుణ్యచరితలోన నీ యశస్సు శాశ్వతం

జోహారులు అందుకో....
జోహారులు అందుకో....
జోహారులు అందుకో....

పద్యం నెం. 2 పాడినవారు : పి. బి. శ్రీనివాస్

అఖిల శస్త్రాస్త్ర సమర విద్యాప్రకర్ష
సీ ము నేర్చి ఘనత సాధించువారె
జయమ్ముగ దేశ సంరక్షణమ్ము
చేసి, రారాజు లను కీర్తి చెందగలరు

పాట నెం. 3 — పాడినవారు: యస్. జానకి

శరణు విరూపాక్ష శశిశేఖరా
పంపావతీ ప్రణయ పరమేశ్వరా ॥శరణు॥

సారంగ భృంగ విహంగముద్రా చతుర
తుంగభద్రా తీర్థక్షేత్ర విహారా!
సంగీత సాహిత్య రత్నాకరా!
శృంగార రసనాట్య నటశేఖరా!! ॥శరణు॥

ఓంకార నాదమయ మధురాక్షరా!
ఝంకార గానప్రియ గంగాధరా!
ధర్మావతార దయా సాగరా!
ధరనేలు దొరవీవె కరుణాకర ॥శరణు॥

పాట నెం. 4 — పాడినవారు: యస్. జానకి

ఖానా పీనా మౌజు వుడానా
యహీ హమారా కాం

దునియా లాక్ కరే బదనాం
దోదిన్ ఖియే దునియా దివాని

ఆజా రాజా సాత్ మే పీల్
కిసే పతాక్ హైకల్ క్యాహోగా

ఆజామేరే పాస్‌రంగీలే
తేరీ పుల్‌ఫత్ ఇన్ ఆంకోమే లబోపేతేరానాం

పాట నెం. 5 పాడినవారు: యస్. జానకి, పి. బి. శ్రీనివాస్

పలు జన్మలా పుణ్యమ్ములే
ఈ ప్రేమ సంపదలే.... ॥పలు॥

సుధవలె విరిసే నవయువ సుమలత
ఆత్మసాక్షిగా మమతలు కలిసే
ఊహల వీణా మది రవళించే
ఈ రమ్య దాంపత్య చిహ్నమ్ముగా ॥పలు॥

అనుబంధములే స్థిరమై సాగే
చెలి ప్రణయాలే అమృతమాయే
నవరాగములే కవితలు పాడే
ఈ రమ్య దాంపత్య సుఖసాధన ॥పలు॥

పాట నెం. 6 పాడినవారు: యస్. జానకి, కోమల

చిన్నారి సుకుమారి లావణ్యరాశి
మా రాజ్య మేలేటి పట్టమహిషి

చెలువైన నవ్వులో విరిసె కుసుమాలే
కలువ నయనాలలో వెలిగె దీపాలే
వెలిగె దీపాలే
పన్నీరు జాజీ....చిందేము చెల్లి
ఒదిగి రావమ్మా వయ్యారి నెమలి ॥చిన్నారి॥

ముత్యాలసులను మీరి, అడుగిడవమ్మ కుమారి
అత్త మామల ఆంక్ష ఇటలేదే సుకుమారి
సాటి సవతుల ఈర్ష్య లేదాయె బాలా
యతివరుల దీవనలు నిరతమ్ముకలవే

పాట నెం. 7 పాడినవారు : పిఠాపురం & పార్టీ

కదలరా సోదరా
విజయనగర సామ్రాజ్య
జయపతాక నిలుపరా
ఆంధ్ర జాతి వీరగాథ
నలుదెసలా చాటరా ! !

వైరి జనుల ఖండించగ ఝళిపించర ఖడ్గం
రణరంగము భీతిల్లగ చూపించర శౌర్యం
దేశ సేవ ఈశసేవ అదియే నీ ధ్యేయం
భువనేశ్వరి నినుకాచును నీదేరా విజయం ॥కదలరా॥

కదంత్రొక్కి పదంపాడు ఆంధ్ర వీరశూరా
సాహసాన ముందుకు జికి సాగుము రణధీరా
జన్మభూమి స్వర్గభూమి చేయుట నీ విధిరా
నీ జాతిని నీ ఖ్యాతిని జగతిమెచ్చనీరా ॥కద॥

పాట నెం. 8 పాడినవారు ; యస్. జానకి, వసంత, పి. బి. శ్రీనివాస్

శ్లో॥ కల్యాణాద్భుత గాత్రాయా, కామితార్థ ప్రదాయినే
శ్రీమద్వేంకటనాథాయ, శ్రీనివాసాయతే నమః

తిరుపతి గిరివాస శ్రీ వేంకటేశ
శ్రితలోక పరిపాల నిగమార్థవేష ॥తిరుపతి॥

అఖిలాండకోటి బ్రహ్మాండపాలా
అలివేలుమంగా మనోల్లాసలోలా ॥తిరుపతి॥

పంకజలోచన పతితోద్ధారా !
సంకటహరణా సుధారసధారా !
శంఖుచక్రధర శ్రీకర సుందర
నిత్యవినూతన సాక్షాత్కారా !
వేదశాస్త్ర సారా
సకలసూత్ర ధార
శిరసానమామి.... మనసాస్మరామి ॥తిరుపతి॥

పాట నెం. 9 పాడినవారు : యస్. జానకి, పి. లీల, పి. బి. శ్రీనివాస్

కృష్ణా : శ్రీకర : లోకప్రియా.....ఏ
నవరస చరితలే చిత్రమయా ॥కృష్ణా॥
రసికరాయా : నటమహనీయా
నీ చిరు ఆటలే అద్భుత లీలలై ॥కృష్ణా॥
నవరస నాటక సూత్రధారీ
నానా విధ విధ పాత్రధారీ
నాయకుడంటే నీవే శ్రీహరి
భామా రుక్మిణి మనోవిహారీ ॥కృష్ణా॥
ఇమ్మహి ఇద్దరు భార్యల సుఖము
తెలిసెనయా—నే, తెలిసేనయా
అబ్బబ్బ నాకింక చాలు చాలయ్యా
రమ్మని ఒకరిని కోరి దరి పిలిచిన
పో.....పో : రానని కొమ్మ అలిగిందయా!
తబ్బిబ్బుతోడ ఇరు భార్యలను వేడుటకు
అబ్బా మతిపోయే నాకు నేడు :
అపరాధి కావయ్యా
నిరపరాధి నేనయ్యా
అపరాధి కానయ్యా.... నే
నపరాధి కావయ్యా
కపట నాటక సూత్రధారీ
నీ చేత తిరిగెడు కీలుబొమ్మలు మేమే
ఎదురు మాటలు పలుకలేమె
నగవు వచ్చెనే, మాకు
నగవు వచ్చెనే
జగమునేలు మహరాజులు
జగడము లాడుటయు చూచి ॥నగవు॥

తారాగణం :

నటసార్వభౌమ రాజకుమార్, బి. ఆర్. పంతులు

ఆర్. నాగేంద్రరావు, నరసింహరాజు

భారతి, జయంతి, యం. వి. రాజమ్మ

మైనావతి, విజయశ్రీ మొ॥ వారు.

సాంకేతిక నిపుణులు :

మాటలు, పాటలు	:	రాజశ్రీ
సంగీతం	:	టి. జి. లింగప్ప
నేపథ్యగానం	:	పి. బి. శ్రీనివాస్, పిఠాపురం, యస్. జానకి, పి. లీల, వసంత, కోమల
కళ	:	వాలి, సెల్వరాజు
కూర్పు	:	ఆర్. దేవరాజన్, పి. పి. కృష్ణన్
నృత్యములు	:	పి. యస్. గోపాలకృష్ణ, కృష్ణకుమార్, జనార్దనం
ఛాయాగ్రహణం	:	ఎ. షణ్ముగం
పోరాటములు	:	శివయ్య, జోడాంబిష్టం
స్టూడియో	:	వీనస్ కంపెనీ
ప్రాసెసింగ్	:	జెమిని కలర్ లేబొరేటరి
నిర్వహణ	:	వొడ్ల దశరథరామిరెడ్డి

పంపిణీదారులు :

ఆంధ్ర & సీడెడ్ : విజయా పిక్చర్స్ (విజయవాడ)

నైజాం : శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ (సికింద్రాబాద్)